# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన–1                                   30, సెప్టెంబరు, 2014

''తెలంగాణ సాంస్కృతిక సారధి'' అనే పథకానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రభుత్వం చేపట్టే ప్రజాహిత కార్యక్రమాలను అట్టడుగు స్థాయి వరకు, గ్రామ గ్రామానికి చేరవేసే విధంగా ఈ పథకం పనిచేస్తుందని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ప్రకటించారు. ప్రభుత్వ సలహాదారు కెవి.రమణాచారి, ప్రముఖ కవులు డాక్టర్ సిధారెడ్డి, గోరెటి వెంకన్న, జయరాజ్, మిట్టపల్లి సురెందర్, యశ్‌పాల్, దేశపతి శ్రీనివాస్, వరంగల్ శ్రీనివాస్, మార్త రవి తదితరులతో కేసిఆర్ ముఖ్యమంత్రి అధికార నివాసంలో మంగళవారం సమావేశమయ్యారు. ఉద్యమ కాలంలో వందలాది మంది తెలంగాణ కళాకారులు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం వనరులు, వసతులు ఉన్నా, లేకపోయినా పనిచేశారని ముఖ్యమంత్రి అన్నారు. వారందరిని తెలంగాణ ఉద్యమంలో భాగస్వాములను చేయాల్సి ఉందని సిఎం చెప్పారు. దాదాపు 500 మంది కళాకారులకు ఉద్యోగావకాశం కల్పించే అంశాన్ని కూడా పరిశీలిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. ఇందుకోసం నిబంధనలను సడలించే విషయాన్ని కూడా పరిశీలిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో కళా బృందాలుగా పనిచేసిన వేలాది మందికి సముచిత పారితోషికాన్ని అందిస్తూ ఉపాధి కల్పించే దిశలో ప్రభుత్వం ఉన్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కవులకు, కళాకారులకు సముచిత గౌరవాన్ని కల్పిస్తుందని సిఎం చెప్పారు.

---

సిపిఆర్ఓ టు సిఎం

ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-2 30, సెప్టెంబరు, 2014

## ఇందిరాపార్క్ ప్రాంతంలో తెలంగాణ కళాభవన్

హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ సమీపంలో 11 ఎకరాల విస్తీర్ణంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ''తెలంగాణ కళా భవన్'' నిర్మించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు నిర్ణయించారు.

---------------------------------------------

ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-3 30, సెప్టెంబరు, 2014

## కేసిఆర్‌కు కళా సంఘాల కృతజ్ఞతలు

పేద వృద్ధ కళాకారుల పెన్షన్‌ను రూ.1500/- లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నందుకు పలు కళా సంఘాల ప్రతినిధులు, ప్రముఖ కళాకారులు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ జానపద కళాకారుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు వంగా శ్రీనివాస్‌గౌడ్, చెంచు లింగయ్య, చిందు యక్షగాన కళాకారుల సంఘం ప్రతినిధులు గడ్డం సమ్మయ్య, పిల్లుట్ల ప్రకాష్, సురభి నాటక కళాసమితి కార్యదర్శి పద్మశ్రీ సురభి నాగేశ్వర్ రావు, సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత అలేఖ్య కుంజాల ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

---------------------------------------------

సిపిఆర్ఓ టు సిఎం